# తొలివెలుగు

జాతీయ దిన పత్రిక

మన భాష.. మన పత్రిక..

https://tholivelugu.com/

హైదరాబాద్ సంపుటి:01 సంచిక: 131 24-5-2026 వెల: రూ.2/- పేజీలు: 06



విలేకరులు కావలెను

తొలివెలుగు జాతీయ దిన పత్రిక మన భాష.. మన పత్రిక..

www.epaper.tholivelugu.com

Contacts

తెలంగాణ

94911 34365

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో

తొలివెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు.




# 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

- పథకం రెండో విడత కింద మంజూరు..
- నియోజకవర్గానికి 2 వేల చొప్పున కేటాయింపు
- రాష్ట్రంలోని 14,800 పూరి గుడిసెల స్థానంలో ఇందిరమ్మ ఇళ్లు
- క్యూర్ ఏరియాలో లక్ష ఎల్ఐజీ,ఎంఐజీ ఇళ్ల నిర్మాణం
- ఎల్ఐజీ ఇళ్లకు రూ. 5 లక్షలతోపాటు అన్‌డివైడెడ్ షేర్ ఉచితం
- ఎంఐజీ లబ్ధిదారులకు స్వల్ప లాభంతో ఇళ్ల కేటాయింపు
- వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలకు రూ. 1,000 కోట్లు
- జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు
- రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..

హైదరాబాద్: రాష్ట్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 2.5 లక్షల గృహాలు నిర్మించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఇందులో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను కేటాయించింది. 2 వేల ఇళ్లలో 1,500 ఇళ్లను ప్రతి నియోజకవర్గంలో లబ్ధిదారులకు గతంలో ఇచ్చిన తరహాలోనే ఇళ్ల నిర్మాణం లెవల్‌నుబట్టి దశలవారీగా మొత్తం రూ. 5 లక్షలను ప్రభుత్వం

## వేద పాఠశాలకు భూమిపూజ

- యాదగిరిగుట్టలో రూ. 99.55 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన
- కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి సమక్షంలో కార్యక్రమం
- అనంతరం దైవదర్శనం చేసుకున్న సీఎం, మంత్రులు
- సీఎం టూర్‌లో ప్రొటోకాల్ వైఫల్యం.. వేరేచోట ల్యాండైన హెలికాప్టర్

2లో

## తెలంగాణలో ఐఏఎస్, డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు..

- తెలంగాణ రెవెన్యూ శాఖలో భారీ స్థాయిలో అధికారుల బదిలీలు
- స్టేషన్ ఘన్‌పూర్, పరకాల ఆర్‌డీఓ పోస్టుల్లో కీలక మార్పులు
- డెప్యుటేషన్‌పై పలువురు అధికారులకు కొత్త బాధ్యతలు
- తక్షణమే అమల్లోకి వచ్చిన ప్రభుత్వ తాజా ఉత్తర్వులు

2లో

## లండన్ వెళ్లొచ్చినా సైకో తత్వం పోలేదు

- రాజారెడ్డి రాజ్యాంగం, హత్యల చరిత్రను ప్రజలు మర్చిపోలేదన్న అనగాని
- గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బాబాయ్ హత్య కేసులో నిందితులను కాపాడారని ఆరోపణ
- తల్లినీ, చెల్లినీ తరిమేసిన వ్యక్తిత్వం ఆయనదని వ్యాఖ్య



### వైద్య రంగంలో సరికొత్త విప్లవం 'సంజీవని'..

# ఇంటివద్దకే ఆధునిక వైద్యం.!

- ఇంటి వద్దే 42 వైద్య పరీక్షలు.. సంజీవని స్పెషల్
- డిజిటల్ హెల్త్ కార్డులతో కొత్త వైద్య విధానం
- ఏఐ డాక్టర్ సేవలు.. త్వరలోనే అందుబాటులోకి
- కుప్పం నుంచి రాష్ట్రవ్యాప్త విస్తరణకు సంజీవని రెడీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో ఒక సరికొత్త డిజిటల్ విప్లవానికి తెరలేపింది. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలం కండ్రిగలో జరిగిన 'సంజీవని' కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రామ రావణ యుద్ధ సమయంలో లక్ష్మణుడి ప్రాణాలు కాపాడేందుకు హనుమంతుడు తెచ్చిన సంజీవని మొక్కను గుర్తుచేస్తూ, అదే స్ఫూర్తితో డిజిటల్ హెల్త్ రికార్డుల ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ సరికొత్త 'సంజీవని' ప్రోగ్రామ్‌ను డిజైన్

2లో



# కలిసి పనిచేద్దాం!

- ప్రపంచ సౌభాగ్యం, శాంతి కోసం కృషి చేద్దాం
- ప్రధాని మోదీ, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో నిర్ణయం
- నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న రూబియో
- ఇరుదేశాల మధ్య సన్నిహిత సంబంధాలు ఎప్పటిలాగే కొనసాగుతున్నాయన్న మోదీ
- పశ్చిమాసియా పరిణామాలను వివరించిన రూబియో

2లో

న్యూఢిల్లీ: ప్రపంచ సౌభాగ్యం, శాంతి కోసం ఇకపైనా కలిసికట్టుగా పని చేయాలని భారత్, అమెరికా నిర్ణయించుకున్నాయి. ఇరుదేశాల మధ్య సన్నిహిత సంబంధాలు ఎప్పటిలాగే కొనసాగుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. భారత పర్యటనకు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శనివారం ఢిల్లీలో మోదీతో సమావేశమయ్యారు. పశ్చిమాసియా పరిణామాలను మోదీకి వివరించారు. రక్షణ, వ్యూహాత్మక సాంకేతికతలు, వ్యాపారం, వాణిజ్యం, ఇంధన భద్రత వంటి కీలక రంగాల్లో భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సహకారంపై వారిద్దరూ చర్చించుకున్నారు. రూబియో శనివారం ఢిల్లీకి చేరుకున్న కొద్దిసేపటికే మోదీతో భేటీ అయ్యారు. నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించబోతున్నారు. గత ఏడాది కాలం నుంచి ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలను పునఃసమీక్షించే ప్రయత్నంగా రూబియో పర్యటనను నిపుణులు పరిగణిస్తున్నారు.



## ధాన్యం కుప్పల మీదే రైతన్నల చావులు..

- ధాన్యం కొనుగోళ్లపై కాంగ్రెస్ సర్కార్‌కు కేటీఆర్ వార్నింగ్
- రైతుల మరణాలపై సీఎం రేవంత్‌ను నిలదీసిన బీఆర్ఎస్ నేత
- కేబినెట్ సమావేశంలో ధాన్యం అంశం చర్చించాలని డిమాండ్
- పెండింగ్ కొనుగోళ్లు వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వానికి సూచన

2లో

# మహానాడు పండుగలా జరపాలి..

- అందరం కలిసికట్టుగా పనిచేయాలి: మంత్రి నారా లోకేశ్
- ఈ నెల 27, 28 తేదీల్లో టీడీపీ మహానాడు
- క్లస్టర్ల స్థాయిలో వర్చువల్‌గా హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహణ
- 'స్త్రీ శక్తి మహానాడు' థీమ్‌తో కార్యక్రమాలు
- పార్టీ శ్రేణులను ఏకం చేసి, స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలని లోకేశ్ పిలుపు
- మహానాడు విజయవంతానికి ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడును ఈసారి క్లస్టర్ల స్థాయిలో ఒక పండుగ వాతావరణంలో, కలిసికట్టుగా విజయవంతం చేయాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. హైబ్రిడ్ విధానంలో ఈ నెల 27, 28 తేదీల్లో జరగనున్న మహానాడు సన్నాహకాలపైద రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,875 క్లస్టర్ ఇంఛార్జ్‌లతో ఆయన ఆన్‌లైన్ ద్వారా సమావేశమై దిశానిర్దేశం చేశారు. ఈసారి మహానాడును 'స్త్రీ శక్తి మహానాడు' అనే థీమ్‌తో నిర్వహిస్తున్నామని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. వాస్తవానికి ఈసారి మహానాడును నెల్లూరులో అత్యంత ఘనంగా మూడు రోజుల పాటు నిర్వహించాలని పార్టీ భావించింది. అయితే, అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా ఇంధన

2లో



# యుద్ధమా? ఒప్పందమా?

- ఇరాన్ త్వరగా తేల్చుకోవాలి
- ఆదివారం లోగా తుది నిర్ణయం తీసుకుంటా
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

## ధాన్యం కుప్పల మీదే రైతన్నల చావులు..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో ధాన్యం కొనుగోళ్ల ఆలస్యంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖు=) సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవస్థలు పూర్తిగా కుప్పకూలాయని, అన్నదాతలు రోడ్డున పడుతున్నా పాలకుల్లో చలనం లేదంటూ మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పల మీదే రైతన్నలు గుండెలు ఆగి కుప్పకూలిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "రైతులు రాలిపోతున్నా చలనం లేని రాక్షస పాలన సాగుతోంది. అన్నదాతల చావులను చూసి ఆనందిస్తున్నావా ముఖ్యమంత్రి?" అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా నిలదీశారు. మండుటెండల్లో ఐయక కేంద్రాల (కొనుగోలు కేంద్రాల) కాడ రైతుల గుండెలు ఆగిపోతున్నా, ఈ కర్కశ ప్రభుత్వానికి కనీసం కనికరం కలగడం లేదా అని ప్రశ్నించారు. పంటలు కొనకుండా ఇంకెంత కాలం రైతులను యాతన పెడతారని, ఇంకెన్ని చావులు కావాలి, ఇంకెన్ని కుటుంబాలు రోడ్డున పడాలో చెప్పాలని అడిగారు. ప్రభుత్వ తీరును విమర్శిస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "దున్నపోతు మీద వానపడ్డట్టు ప్రవర్తించడం ఆపండి" అంటూ కాంగ్రెస్ సర్కార్‌పై ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, మంత్రులు సోయి తెచ్చుకోవాలని హితవు పలికారు.

## మహానాడు పండుగలా జరపాలి..

(మొదటి పేజీ తరువాయి)

పొదుపు చర్యలు చేపట్టాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునకు స్పందించి, ఈసారి హైబ్రిడ్ విధానంలో మహానాడును రెండ్రోజులు నిర్వహించాలని నిర్ణయించినట్లు లోకేశ్ వివరించారు. దీని ప్రకారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే ప్రధాన కార్యక్రమంలో పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొంటారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్ కేంద్రాల్లో వర్చువల్‌గా మహానాడు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రతి క్లస్టర్ కేంద్రంలో ఎల్ఈడీ టీవీ, స్పీకర్లు వంటి సాంకేతిక ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ మహానాడును క్లస్టర్ వ్యవస్థను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ఒక మంచి అవకాశంగా ఉపయోగించుకోవాలని లోకేశ్ అన్నారు. "క్లస్టర్ ఇంఛార్జ్‌లకు ఎక్కువ బాధ్యత ఇవ్వాలన్నది పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశం. ఈ వ్యవస్థ ద్వారానే మనం ముందుకు వెళ్లాలి" అని ఆయన పేర్కొన్నారు. క్లస్టర్ పరిధిలోని కుటుంబ సాధికార సారథి (కేఎస్ఎస్) నుంచి బూత్ ఇంఛార్జ్‌లు, గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల సభ్యుల వరకు అందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని ఆదేశించారు.

## లండన్ వెళ్లొచ్చినా సైకో తత్వం పోలేదు

"గొడ్డలి పార్టీ అధ్యక్షుడు" కొత్తగా తాను అమాయకుడినని, అహింసావాదినని మాట్లాడుతున్నారని, కానీ ఆయన చరిత్ర, ఆయన పూర్వీకుల చరిత్ర ఏమిటో ప్రపంచమంతటికీ తెలుసని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన చేసిన దారుణాలు, హత్యల గురించి రాయలసీమలో ఏ గడపను అడిగినా చెబుతారని అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం గురించి అడిగితే కతలు కథలుగా వివరిస్తారని, అలాంటి రాజారెడ్డి పోలికలు తనకు వచ్చాయని గర్వంగా చెప్పుకున్న వ్యక్తి గొడ్డలి పార్టీ అధ్యక్షుడు అని ఆయన విమర్శించారు. తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని తన వ్యాపారానికి అడ్డొచ్చిన పరిటాల రవితో సహా ఎంతోమందిని హతమార్చిన చరిత్ర ఆయనదని అనగాని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలపై అరాచకాలు చేసి, హత్యలు చేసి వారిపై దొంగతనం కేసులు పెట్టించిన చరిత్ర వాళ్లదని దుయ్యబట్టారు. గత ఐదేళ్ల పాలనలో చంద్రయ్య లాంటి పార్టీ విధేయులను కూడా పార్టీ మారమని గొంతుకోసి చంపారని, అమర్‌నాథ్ గౌడ్, సుధాకర్ వంటి ఎందరో బలైపోయారని గుర్తుచేశారు. ఈ సైకో చేసిన అరాచకాలను రాష్ట్ర ప్రజలు కళ్లారా చూశారని అన్నారు.

## తెలంగాణలో ఐఏఎస్, డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు..

తెలంగాణ రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో భారీ బదిలీలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ (పరిపాలనా పరమైన కారణాలు) పై ఆరుగురు డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ (ఠీఖుఅంటవతీం ఖఅ ్రాశీర్‌అఅస్త్రం) శనివారం ప్రభుత్వం అఫీషియల్ ఆర్డర్స్ జారీ చేసింది. దీనికి సంబంధించి రెవెన్యూ శాఖ సెక్రటరీ లోకేష్ కుమార్ డి.ఎస్. జీవో (+.ా.ె.చీశీ.286) రిలీజ్ చేశారు. ఈ లేటెస్ట్ ఉత్తర్వుల ప్రకారం బదిలీ అయిన అధికారులు, వారి కొత్త పోస్టింగ్స్ వివరాలు కింద ఉన్న పారాగ్రాఫ్ లో చూడవచ్చు. కరీంనగర్ ఎస్‌డీసీ (ాణజ, ాూ) గా పనిచేస్తున్న ఎస్. కిరణ్ ప్రకాష్‌ను స్టేషన్ ఘన్‌పూర్ ఆర్‌డీఓ (=ఖూ) గా బదిలీ చేశారు. అలాగే స్టేషన్ ఘన్‌పూర్ ఆర్‌డీఓగా పోస్టింగ్ ఆర్డర్స్‌లో ఉన్న ఆర్.వి. రాధా బాయిని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (పీూ&ఖణ) డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేస్తూ.. అక్కడ నుండి కుడా (ఖఖణూ) ఎస్‌డీసీగా వన్ ఇయర్ పీరియడ్ కోసం డెప్యుటేషన్‌పై నియమించారు.

## యుద్ధమా? ఒప్పందమా?

వాషింగ్టన్/ఇస్లామాబాద్: పశ్చిమాసియాలో సంక్షోభానికి తెరదించడానికి ఇరాన్ తమతో ఒప్పందానికి రాకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరించారు. ఇరాన్‌పై బాంబు దాడులు పునఃప్రారంభించాలా? లేదా? అనే దానిపై తన ఆలోచనలు ఫిఫ్టీ.. పిఫ్టీగా ఉన్నాయని తేల్చిచెప్పారు. ఆదివారం నాటికి తుది నిర్ణయం తీసుకోవాలని ఆశిస్తున్నట్లు స్పష్టంచేశారు. ఆయన శనివారం ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. ఇరాన్ వ్యవహారంలో రెండు అంశాల్లో ఏదో ఒకటి జరుగుతుందని అనుకుంటున్నానని వెల్లడించారు. ఒకటి.. వారు(ఇరాన్) ఇంతకు ముందెన్నడూ ఎదుర్కోనంత గట్టిగా తాను దెబ్బకొడతానని వ్యాఖ్యానించారు. రెండోది.. ఒక మంచి ఒప్పందంపై ఇరాన్, అమెరికా సంతకాలు చేస్తాయని పేర్కొన్నారు. యుద్ధం కావాలో లేక ఒప్పందం కావాలో ఇరాన్ త్వరగా తేల్చుకోవాలని సూచించారు. ఇరాన్‌తో తాను చక్కటి ఒప్పందాన్ని కుదుర్చుకోవచ్చని లేదా ఆ దేశాన్ని పూర్తిగా నాశనం చేయవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఇరాన్, పాకిస్తాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఒక ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీని ప్రకారం.. అమెరికా, ఇరాన్‌లు సైనిక చర్యను నిలిపివేయాలి. ఒక స్పష్టమైన ఒప్పందానికి రావడమే లక్ష్యంగా 30 రోజుల పాటు విస్తృతస్థాయిలో చర్చలు జరపడానికి ఇరుదేశాలు అంగీకరించాలి. చివరి నిమిషంలో జరిగే చర్చలు శాంతి ఒప్పందానికి దారితీయకపోతే, ఇరాన్‌పై కొత్తగా దాడులు చేసే విషయాన్ని అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా పరిశీలిస్తున్నారని అమెరికా మీడియా సంస్థ ఆక్సియోస్ వెల్లడించింది.

# కలిసి పనిచేద్దాం!



(మొదటి పేజీ తరువాయి)


రూబియోను కలవడం ఆనందంగా ఉందంటూ మోదీ సోషల్ మీడియాలో పోస్టుచేశారు. భారత్‌అమెరికా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో నిరంతర పురోగతి, ప్రాంతీయ, ప్రపంచ శాంతి భద్రతకు సంబంధించిన అంశాలపై తాము చర్చించామని వెల్లడించారు. రెండు దేశాలు నిరంతరం సన్నిహితంగా కలిసి పనిచేస్తూనే ఉంటాయన్నారు. వాణిజ్య, రక్షణ సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవడానికి, కీలకమైన, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై సహకారాన్ని వేగవంతం చేయడానికి మోదీ, రూబియో అంగీకరించారని అమెరికా విదేశాంగ శాఖ తెలియజేసింది. భారత్, అమెరికాలు అనేక రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన పురోగతి గురించి రూబియో ప్రధాని మోదీకి వివరించారని భారత ప్రభుత్వవర్గాలు తెలిపాయి. పశ్చిమాసియాలో శాంతి ప్రయత్నాలకు భారత్ నిరంతరం మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారని పేర్కొన్నాయి. చర్చలు, దౌత్య మార్గాల ద్వారా సంఘర్షణలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని మరోసారి పిలుపునిచ్చారని స్పష్టంచేశాయి. మోదీ, రూబియో మధ్య ఫలవంతమైన సమావేశం జరిగిందని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించారు. భారత్ తమకు అత్యంత ము ఖ్యమైన భాగస్వామి అని రూబియో తేల్చిచెప్పారు. మోదీతో భేటీ అనంతరం అమెరికా ఎంబసీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంబంధాలను మరింత పటిష్టం చేసుకునేందుకు రాబోయే రో జుల్లో ఇరుపక్షాలు కొన్ని కీలక ప్రకటనలు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయని తెలిపారు. ఇండోపసిఫిక్ విషయంలో వాషింగ్టన్ విధానానికి భారతదేశం 'ఒక మూలస్తంభం'అని అభివర్ణించారు. త్వరలో అమెరికా పర్యటించాలని, వైట్‌హౌస్‌ను సందర్శించాలని కోరుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తరపున మార్కో రూబియో ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించారు. ఈ విషయం అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలియజేశారు. మోదీతో భేటీ సందర్భంగా ఈ ఆహ్వానం అందించారని చెప్పారు. డొనాల్డ్ ట్రంప్‌కు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయాలని రూబియోను మోదీ కోరారని ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంఓ) ఒక ప్రకటనలో పేర్కొంది. ట్రంప్‌తో సంభాషణ కోసం ఎదురుచూస్తున్నానని చెప్పారని వెల్లడించింది. కోల్‌కతాలో మదర్ హౌస్‌ను సందర్శించిన రూబియో నాలుగు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన మార్కో రూబియో తొలుత కోల్‌కతాలో అడుగుపెట్టారు. సెర్గియో గోర్ ఆయనకు స్వాగతం పలికారు. అమెరికా విదేశాంగ మంత్రి ఒకరు కోల్‌కతాలో పర్యటించడం 14 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి. చివరిసారిగా 2012 మే నెలలో అప్పటి అమెరికా విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటన్ ఇక్కడ పర్యటించారు. మార్కో రూబియో కోల్‌కతాలో ప్రఖ్యాత మదర్ హౌస్‌ను సందర్శించారు. ఇది భారత రత్న మదర్ థెరిసా స్థాపించిన 'మిషనరీస్ ఆఫ్ చారిటీ' ప్రదాన కార్యాలయం. మదర్ హౌస్ అధికారులతో రూబియో మాట్లాడారు. అనంతరం నిర్మల శిశు భవన్ కూడా సందర్శించారు. ఇది మిషనరీస్ ఆఫ్ చారిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న పిల్లల సంరక్షణ కేంద్రం. రూబియో ఈ నెల 26వ తేదీ వరకు భారత్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. 'క్వాడ్'దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరవుతారు. ఢిల్లీతోపాటు ఆగ్రా, జైపూర్‌లో పర్యటిస్తారు.

### వైద్య రంగంలో సరికొత్త విప్లవం 'సంజీవని'..

## ఇంటివద్దకే ఆధునిక వైద్యం.!

(మొదటి పేజీ తరువాయి)

చేసినట్లు సీఎం వెల్లడించారు. ఈ సభలో సీఎం చంద్రబాబు ఆరోగ్యం ప్రాధాన్యత గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. మనిషికి ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం లేకపోతే వృథా అని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నవారే అందరికన్నా నిజమైన ధనవంతులని పేర్కొన్నారు. ఏదో బతికి ఉన్నాం కదా అని మంచంపై కాలం వెళ్లదీయడం కాకుండా, ప్రతి ఒక్కరూ హెల్తీగా బతకడమే ముఖ్యమన్నారు. భవిష్యత్తులో మన పిల్లలే మన సంపద అని, ఆరోగ్యవంతమైన ప్రజలు ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. మారుమూల ప్రాంతాల్లో ఉండే పేద ప్రజలకు సైతం అత్యుత్తమ కార్పొరేట్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే ఈ సంజీవని ప్రాజెక్టు మెయిన్ ఎయిమ్ అని స్పష్టం చేశారు. సమాజం బాగుండాలంటే ప్రజలు ఫిట్‌గా ఉండాలని, అందుకోసమే ప్రిడిక్టివ్ (ముందుగా ఊహించడం), ప్రివెంటివ్ (నివారించడం), క్యూరేటివ్ (నయం చేయడం) అనే మూడు అంచెల విధానంలో సంజీవని ప్రాజెక్టును ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. వ్యాధులు వచ్చాక బాధపడటం కంటే, అవి రాకముందే గుర్తించి అలర్ట్ చేయడమే నిజమైన డెవలప్‌మెంట్ అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ల్యాబ్‌లకు వెళ్లే అవసరం లేకుండా ఏకంగా 42 రకాల వైద్య పరీక్షలను నేరుగా ఇంటి వద్దే నిర్వహించి నిమిషాల్లో రిపోర్టులు ఇచ్చేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. డాక్టర్ అప్పాయింట్‌మెంట్, వర్చువల్ కనెక్ట్ ద్వారా టాప్ డాక్టర్స్ వైద్య సలహాలు, సంజీవని కార్డు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డుల మానిటరింగ్ వంటి అడ్వాన్స్‌డ్ ఫీచర్స్ ఇందులో ఉన్నాయి. ఈ సంజీవని ప్రాజెక్టు అనేది కేవలం ఒక సాఫ్ట్‌వేర్ మాత్రమే కాదని, ఇదొక అత్యుత్తమ 'డిజిటల్ పబ్లిక్ హెల్త్ ఆపరేటివ్ సిస్టమ్' అని చంద్రబాబు అభివర్ణించారు. ప్రజలను అనారోగ్యం నుంచి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మార్చే 'సిటిజన్ వెల్‌నెస్ మిషన్' ఇదన్నారు. టెక్నాలజీని వాడుకోవడంలో ఎప్పుడూ ముందే ఉండే చంద్రబాబు సర్కార్.. త్వరలోనే ఈ ప్రాజెక్టులో భాగంగా 'ఏఐ డాక్టర్' (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ద్వారా కూడా ప్రజలకు అత్యాధునిక వైద్యసేవలు అందించబోతున్నట్లు క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. గత ఏడాది జూలైలో కుప్పం నియోజకవర్గంలో ఈ ప్రాజెక్టును పైలట్‌గా ప్రారంభించి, మార్చి 15 నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా రోల్ అవుట్ చేశారు. జిల్లాలోని 19.75 లక్షల మంది ఆరోగ్యాన్ని కాపాడేలా ప్రజారోగ్య వ్యవస్థను సిద్ధం చేశారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ సక్సెస్‌తో రాబోయే ఆగస్టు 15 (స్వాతంత్ర్య దినోత్సవం) నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టును ఫుల్ స్కేల్‌లో లాంచ్ చేయాలని నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు అనౌన్స్ చేశారు. రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులపై కూడా సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా స్పందించారు. ఈ సంవత్సరం వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ రిపోర్ట్స్ చెప్తున్నాయని, అయితే ఎలాంటి పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తమ ప్రభుత్వం పూర్తి సన్నద్ధతతో ఉందని ప్రజలకు భరోసా ఇచ్చారు.



## వేద పాఠశాలకు భూమిపూజ

యాదాద్రి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 99.55 కోట్ల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులన్నింటికీ ఒకేచోట పెద్దగుట్టపై శిలాఫలకం వేశారు. అందులో ప్రధానమైనది వేద పాఠశాల. వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి భూమిపూజ మహోత్సవం వైభవంగా జరిగింది. కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతిస్వామి వేద ఆశీర్వచనం అనంతరం అభివృద్ధి పనులకు సీఎం భూమి పూజ చేశారు. సీఎంతోపాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామేల్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అభివృద్ధి పనులకు భూమిపూజ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి కొండపైకి కాన్వాయ్‌లో చేరుకున్నారు. ప్రధానాలయం తూర్పు రాజగోపురం నుంచి, త్రితల గోపురం గుండా ఆలయంలోకి ప్రవేశించారు. ఆలయ అర్చక బృందం, వేదపండితులు పూర్ణకుంభంతో సీఎంకు స్వాగతం పలకగా మొహోదట ఆంజనేయస్వామిని దర్శించుకొని ఆ తర్వాత ప్రధానాలయంలోని స్వయంభూలను, ఉత్సవ మూర్తులను దర్శించుకుని రేవంత్ పూజలు నిర్వహించారు. వేదపండితులు ప్రధానాలయం ముఖమండపంలో సీఎంకు వేదాశీర్వచనం చేశారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్, ఆలయ ఈవో భవాని శంకర్ స్వామివారి జ్ఞాపికను సీఎంకు అందజేశారు. వంశపారంపర్య ధర్మకర్త నరసింహమూర్తి లడ్డూ ప్రసాదం అందజేశారు. అనంతరం సీఎం పశ్చిమ రాజగోపురం గుండా ఆలయం నుంచి బయటకు వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట పర్యటనలో ప్రొటోకాల్ వైఫల్యం చోటుచేసుకుంది. సీఎం, మంత్రులు ఉన్న హెలికాప్టర్ ప్రొటోకాల్ ప్రకారం నిర్దేశిత యాదగిరిగుట్ట గోశాల స్థలంలో ల్యాండ్ కావాల్సి ఉండగా దానికి బదులు పెద్దగుట్టపై దిగింది. అక్కడ స్వాగతం పలికేందుకు ఎమ్మెల్యేలు, ఎంపీలు, భద్రతా అధికారులు ఎవరూ లేకపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు 10 నిమిషాలపాటు హెలికాప్టర్‌లోనే వేచి చూశారు.

# 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించనుంది. మిగిలిన 500 ఇళ్లను గతంలో వివిధ గృహనిర్మాణ పథకాల కింద మంజూరై వివిధ కారణాలతో అసంపూర్తిగా మిగిలిపోయిన ఇళ్లను పూర్తి చేయడానికి కేటాయించనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శనివారం సచివాలయంలో మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కేబినెట్ నిర్ణయాలను మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో కలిసి గృహనిర్మాణ, సమాచార, ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.

**అసంపూర్తి ఇళ్లకు ఇందిరమ్మ అండ...**

ఉమ్మడి ఏపీలో దివంగత వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం, గత ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకం లబ్ధిదారులతోపాటు ఇంకా ఎవరైనా లబ్ధిదారుల ఇళ్లు అసంపూర్తిగా మిగిలి ఉంటే ఈ పథకం కింద ప్రయోజనం కల్పించనున్నారు. పునాదులు పూర్తై గోడలు, శ్లాబు పడని ఇళ్లకు రూ. 3 లక్షలు, గోడలు పూర్తై శ్లాబు నిలిచిపోయిన ఇళ్లకు రూ. 2 లక్షల చొప్పున సహాయం చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. మూడో, నాలుగో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద సైతం అసంపూర్తిగా మిగిలిన ఇళ్లకు ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేయాలని మంత్రివర్గ సమావేశంలో తీర్మానించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు ప్రస్తుత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అనర్హులని తొలి విడతలో ప్రభుత్వం చెప్పింది. నాడు సిమెంట్, స్టీల్, నగదు రూపంలో రూ. 25 వేలు తీసుకున్న వారిని రెండోవిడత ఇందిరమ్మ పథకం కింద అర్హులుగా పరిగణించాలని తాజాగా మంత్రివర్గం నిర్ణయించింది. ఆ రూ. 25 వేలను మినహాయించుకొని రూ. 5 లక్షల్లో మిగిలిన మొత్తాన్ని వారికి అందజేయనుంది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 14,800 పూరి గూడిసెలున్నట్లు వివిధ దఫాలుగా చేసిన సర్వేల్లో రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. రెండో విడత ఇందిరమ్మ పథకం కింద ఆయా కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. గుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను నిలపాలని నిర్ణయించింది. ఇందిరమ్మ పథకం కింద కోర్ అర్బన్ ఏరియా (క్యూర్) పరిధిలో 67 లక్షల మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోగా వారిలో 18,500 మందికి మాత్రమే సొంత స్థలాలు ఉన్నాయి. వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ. 5 లక్షలను నెలాఖరులోగా ప్రభుత్వం మంజూరు చేయనుంది. మిగిలిన దరఖాస్తుదారుల్లో సొంత స్థలాలు లేని 33.5 లక్షల మంది అర్హులుంటారని ప్రభుత్వం అంచనా వేసింది. క్యూర్ ఏరియాలోని గ్రేటర్ హైదరాబాద్, మల్కాజ్‌గిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఉన్న 24 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గాన్ని యూనిట్‌గా పరిగణించి అల్పాదాయ వర్గాలు (ఎల్ఐజీ), మధ్యతరగతి వర్గాల (ఎంఐజీ)కు లక్ష ఇళ్లను నిర్మించి ఇవ్వాలని మంత్రివర్గం తీర్మానించింది.

ఎల్ఐజీ ఇళ్ల పథకం కింద 400420 చదరపు గజాల విస్తీర్ణంతో ఫ్లాట్ల నిర్మాణానికి రూ. 5 లక్షలతోపాటు అన్‌డివైడ్ ల్యాండ్ షేర్‌ను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వనుంది. రూ. 4 లక్షల నుంచి రూ. 5 లక్షల అదనపు వ్యయాన్ని లబ్ధిదారులు భరించాల్సి రానుంది. నిరుపేదలు జీవనోపాధి కోసం ఎక్కడ నివసిస్తున్నారో అక్కడే ఎల్ఐజీ ఇళ్లను నిర్మించనున్నారు. మురికివాడల్లో నివసిస్తే అక్కడే కట్టిస్తామని పొంగులేటి తెలిపారు. వారు ఉండే ప్రాంతంలో ప్రభుత్వ స్థలం లేకుంటే హౌసింగ్ బోర్డు, ఇతర ప్రభుత్వ శాఖల నివాసయోగ్యమైన భూముల్లో వారి కోసం ఇళ్లను నిర్మించనున్నారు.



## రాజాపేటలో బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

- రైతుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డగింత
- కొనుగోలు కేంద్రాల్లో నెలల తరబడి ధాన్యం రాశులు
- ప్రభుత్వ తీరును తప్పుబట్టిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్



**తొలివెలుగు, రాజాపేట:** రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం కొనుగోళ్ల జాప్యం, సాగునీటి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు యత్నించిన ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులను పోలీసులు శనివారం ఉదయం ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాల్లో రాశులుగా పోసి నెల రోజులు దాటుతున్నా తూకాలు జరగడం లేదన్నారు. అకాల వర్షాల భయంతో టార్పాలిన్ల కోసం అద్దెలు చెల్లించుకుంటూ, రాత్రి పగలు ధాన్యపు రాశులకు కాపలా ఉంటూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 15వ ప్యాకేజీ ద్వారా రాజాపేట మండలానికి నేటికీ సాగునీరు అందలేదని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఈ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తే, అకారణంగా తమను గృహ నిర్బంధం చేయడం న్యాయం కాదన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హౌస్ అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, రఘునాథపురం సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి


- సింగారం కొనుగోలు కేంద్రం వద్ద బీఆర్ఎస్ నాయకుల నిరసన
- నెల రోజులుగా తూకాలు వేయకపోవడంపై తీవ్ర అసంతృప్తి...
- రైతులకు మద్దతుగా ఆందోళన చేపట్టిన సట్టు తిరుమలేష్

**తొలివెలుగు, రాజాపేట:** రాజాపేట మండల పరిధిలోని సింగారం గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకాలు (కాంటా) నిలిచిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ నాయకులు ఆందోళనకు దిగారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ పిలుపుమేరకు కొనుగోలు కేంద్రం వద్ద నాయకులు, రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సట్టు తిరుమలేష్, నాయకులు మాట్లాడుతూ.. రైతులు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు కేంద్రాలకు తీసుకువస్తే ఇక్కడ నెల రోజుల నుంచి ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రాల్లో ధాన్యం రాశులుగా పోసి పడిగాపులు కాస్తున్నా, అధికారులు తూకాలు వేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. అకాల వర్షాల భయంతో రైతులు రాత్రింబవళ్లు ధాన్యం కుప్పల వద్దే కాపలా ఉంటున్నారని, ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి ప్రతి గింజనూ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అన్నదాతలకు మద్దతుగా ప్రభుత్వానికి, అధికారుల తీరుకు వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ, మండల స్థాయి బీఆర్ఎస్ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యాదాద్రిలో బృహత్తర ప్రాజెక్టులకు శ్రీకారం

- రూ. 43.80 కోట్లతో వేద పాఠశాల నిర్మాణానికి భూమిపూజ
- కంచి పీఠాధిపతి సమక్షంలో శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య
- రూ.99.55 కోట్ల వ్యయంతో పలు ఆలయ అనుబంధ పనుల ప్రారంభం
- టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ సిటీ అభివృద్ధి



**తొలివెలుగు, యాదగిరిగుట్ట:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన, అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి శనివారం అంకురార్పణ జరిగింది. కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి దివ్య సమక్షంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యలు ఈ ప్రాజెక్టుకు లాంఛనంగా భూమిపూజ చేశారు. యాదగిరిగుట్ట టెంపుల్ సిటీని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో సకల వసతులతో ఉన్నతంగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వేద పాఠశాలతో పాటు టెంపుల్ సిటీ పరిధిలో మొత్తం రూ. 99.55 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా శంకుస్థాపనలు చేశారు.

**రూ.43.80 కోట్లతో గురుకులం:**

సుమారు 15 ఎకరాల విశాల విస్తీర్ణంలో రూ. 43.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ వేద పాఠశాలలో సంప్రదాయ ఆశ్రమ గురుకుల పద్ధతిలో విద్యాబోధన సాగనుంది. ఏకకాలంలో 300 మంది విద్యార్థులకు ఉచిత వసతితో కూడిన వేద విద్యను అందించనున్నారు. ప్రాంగణంలో హోమాలు, యాగాలు నిర్వహించడానికి ప్రత్యేక శాలలతో పాటు, స్వచ్ఛమైన గోసంపద కోసం ఒక భారీ గోశాలను సైతం ఏర్పాటు చేయనున్నారు.

**శంకుస్థాపన చేసిన ఇతర పనులు:**

- భక్తుల వసతి కోసం రూ. 43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదనం నిర్మాణం.
- కొండపై స్వామివారి నిత్య కల్యాణాల నిర్వహణ నిమిత్తం రూ. 9.87 కోట్లతో భారీ కల్యాణ మండపం.
- భక్తుల సౌకర్యార్థం వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి రూ. 1.41 కోట్లతో రక్షణ పైకప్పు (కానోపీ) నిర్మాణం.
- రథశాల వైపు వాయవ్య దిశలో ఉన్న మాడవీధులకు అనుసంధానంగా రూ. 1.35 కోట్లతో నూతన మెట్ల నిర్మాణం.

స్వామివారి సేవలో ముఖ్యమంత్రి:

- ఈ కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ముఖ్యమంత్రికి వేద ఆశీర్వచనం పలికి, లడ్డు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డిలతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.
- యాదాద్రిని దేశంలోనే ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఈ అభివృద్ధి పనులు కీలక మైలురాయిగా నిలవనున్నాయని అధికారులు పేర్కొన్నారు.







## ఉపాధి కూలీలకు అండగా వార్డు సభ్యుడు

- రాజాపేటలో నిమ్మరసం, మజ్జిగ పంపిణీ
- వరుసగా రెండో రోజు సేవా కార్యక్రమాలు చేపట్టిన గుర్రం శ్రవణ్ కుమార్



**తొలివెలుగు, రాజాపేట:** ఎండల తీవ్రత నేపథ్యంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు వెళ్తున్న కూలీలకు రాజాపేట గ్రామ పంచాయతీ 8వ వార్డు సభ్యుడు గుర్రం శ్రవణ్ కుమార్ అండగా నిలిచారు. శనివారం రాజాపేట మండల కేంద్రంలో పనులు జరుగుతున్న ప్రాంతానికి ఆయన స్వయంగా వెళ్లి కూలీల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎండ బారిన పడకుండా వారికి నిమ్మరసం పంపిణీ చేశారు. భానుడి భగభగలకు ఉపాధి కూలీలు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు వరుసగా రెండు రోజుల పాటు ఆయన పెరుగన్నం, మజ్జిగ ప్యాకెట్లు, నిమ్మరసం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శ్రమజీవుల పట్ల వార్డు సభ్యుడు చూపుతున్న శ్రద్ధను, సేవాభావాన్ని పలువురు గ్రామస్తులు, అధికారులు అభినందించారు. తోటి ప్రజాప్రతినిధులకు ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.



## 6వ రోజుకు చేరిన వీవోఏల నిరసన దీక్ష

**- గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**తొలివెలుగు, రాజాపేట:** మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం ఎదుట వీవోఏల (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు) చేపట్టిన నిరసన దీక్ష శనివారం 6వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ ఆందోళనలో భాగంగా వీవోఏలు ప్రత్యేకంగా టెంట్ ఏర్పాటు చేసి కార్యాలయం ముందు బైఠాయించి ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీవోఏలు తమ ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. గౌరవ వేతనాన్ని కనీసం రూ.20 వేలుగా పెంచాలని, తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన వీవోఏలకు కమ్యూనిటీ కోఆర్డినేటర్ (సీసీ) పదోన్నతులు కల్పించాలని, రూ.20 లక్షల ఆరోగ్య బీమా సదుపాయం అందించాలని, విధుల నిర్వహణకు ట్యాబ్ సౌకర్యం కల్పించాలని, జీవో నంబర్ 58లో అవసరమైన సవరణలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకురాలు వల్లూరి దీవెన మాట్లాడుతూ వీవోఏల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే గుర్తించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ నిరసన దీక్షలో మండలానికి చెందిన పలువురు వీవోఏలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బస్వ శ్రీకాంత్

- తెలుగు రాష్ట్రాల జోనల్ బాధ్యతల అప్పగింత
- రాజాపేటలో కుటుంబ సభ్యులు, మిత్రుల హర్షం



**తొలివెలుగు, రాజాపేట:** ప్రముఖ ఆర్థిక సంస్థ కోటక్ మహీంద్రా లైఫ్ ఇన్సూరెన్స్ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల జోనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా రాజాపేట వాసి బస్వ శ్రీకాంత్ పదోన్నతి పొందారు. రాజాపేటకు చెందిన బస్వ సుగుణ, సత్యనారాయణ దంపతుల కుమారుడైన శ్రీకాంత్.. ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలో తనదైన ముద్ర వేశారు. తన అపారమైన ప్రతిభ, నిరంతర కృషి, సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలతో ఆయన ఈ అరుదైన గౌరవాన్ని అందుకున్నట్లు సంస్థ వర్గాలు తెలిపాయి. శ్రీకాంత్ రెండు రాష్ట్రాల సీనియర్ ఉపాధ్యక్షుడిగా ఉన్నత బాధ్యతలు చేపట్టడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు, స్థానిక బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## పైసలు ఇవ్వకుంటే వడ్లు లోడ్ చేయరా..?

- ఐకేపీ కేంద్రంలో రైతు ఆవేదన
- అదనపు డబ్బులు అడిగారని ఆరోపణ.. స్పందించాలని అధికారులకు విజ్ఞప్తి





**తొలివెలుగు, రాజాపేట:** ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో లారీ డ్రైవర్లకు అదనంగా పైసలు ఇవ్వకుంటే వడ్లు లోడ్ చేయడం లేదంటూ మండలానికి చెందిన ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడిన రైతు, కొనుగోలు కేంద్రంలో తనకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. మండలంలోని బసంతపురం గ్రామానికి చెందిన రాపాక తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని సీసీ కేంద్రంలో ధాన్యాన్ని విక్రయానికి తీసుకువచ్చి సుమారు 15 రోజులు గడిచిన తర్వాత ఈ నెల 21న లారీ వచ్చిందన్నారు. సీరియల్ ప్రకారమే తన ధాన్యాన్ని తరలించేందుకు మహిళా సంఘం అంగీకరించిందని తెలిపారు. ఆ రోజు రాత్రి 9 గంటల సమయంలో మొత్తం 133 బస్తాల ధాన్యంలో 82 బస్తాలను మాత్రమే లారీలో లోడ్ చేసి పంపించారని, మిగిలిన 51 బస్తాలు కేంద్రంలోనే మిగిలిపోయాయని చెప్పారు. మిగిలిన బస్తాలను లోడ్ చేయాలంటే హమాలీల కూలీతో పాటు లారీ డ్రైవర్‌కు బస్తాకు అదనంగా రూ.2 చెల్లించాలని కోరినట్లు ఆరోపించారు. అదనపు డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించగా ఎలాంటి సమాధానం ఇవ్వలేదన్నారు. మరుసటి రోజు డీసీఎం వాహనం వచ్చినప్పటికీ తన ధాన్యాన్ని లోడ్ చేయకుండా ఇతరుల వడ్లను తరలించారని పేర్కొన్నారు. తన వడ్లు ఎందుకు పంపలేదని ప్రశ్నించగా, గతంలో అడిగిన అదనపు చెల్లింపులు ఇవ్వకపోవడం వల్లే నిలిపివేసినట్లు చెప్పారని రైతు ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో దళారుల ప్రమేయం పెరిగిపోయిందని, కమిషన్లతో పనులు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల వల్ల నిజమైన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న వ్యవహారాలపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని రాపాక తిరుపతి విజ్ఞప్తి చేశారు. రైతుల ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించాల్సి ఉంది.

# కరువు నేలలో ధాన్యపు సిరులు!



- అంతమ్మగూడెంలో ఎకరాకు 117 బస్తాల వరి దిగుబడి
- సాధించిన 15 మంది రైతులకు ఘన సన్మానం
- లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలి: సర్పంచ్ గుమ్మి జంగారెడ్డి

**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి:** పూర్తి కరువు ప్రాంతంగా పేరొందిన అంతమ్మగూడెం గ్రామం ఈ యాసంగి సీజన్‌లో ధాన్యపు సిరులతో కళకళలాడింది. కఠిన పరిస్థితులను అధిగమించి వరి సాగులో రికార్డు స్థాయి దిగుబడులు సాధించిన గ్రామానికి చెందిన 15 మంది ఉత్తమ రైతులకు శనివారం గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ గుమ్మి జంగారెడ్డి రైతులకు శాలువాలు కప్పి, ఘనంగా సత్కరించారు.

**రైతుల శ్రమ అమోఘం..**

ఈ సందర్భంగా సర్పంచ్ గుమ్మి జంగారెడ్డి మాట్లాడుతూ.. సాధారణంగా ఈ ప్రాంతంలో ఎకరాకు 80 బస్తాల వరి దిగుబడి రావడమే కష్టంగా ఉన్న తరుణంలో, అంతమ్మగూడెం రైతులు తమ అపార కృషి, మేలైన యాజమాన్య పద్ధతులతో ఎకరాకు 105 నుండి 117 బస్తాల వరకు అత్యధిక దిగుబడి సాధించి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

**లిఫ్ట్ ఇరిగేషన్‌తోనే శాశ్వత పరిష్కారం:**

"ఈ ప్రాంతం పూర్తిగా వర్షాధార పరిస్థితులపైనే ఆధారపడి ఉంది. మెహర్ నగర్ నుండి అంతమ్మగూడెం ప్రాంతానికి లిఫ్ట్ ఇరిగేషన్ (ఎత్తిపోతల పథకం) ద్వారా నీటిని అందిస్తే ఈ ప్రాంతమంతా సాగునీటితో సుభిక్షం అవుతుంది. ఈ విషయాన్ని ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాం."

**గుమ్మి జంగారెడ్డి, సర్పంచ్**

ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించి, ఇందుకు కావలసిన సాంకేతిక అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండ మురహరి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల తిరుమలేష్, వైస్ చైర్మన్ పుప్పురి జహంగీర్, వార్డు సభ్యులు వల్లూరి ఆండాలు కుమార్, రావుల కవిత పాండు, రావుల రఘు, రావుల లింగస్వామి, రావుల రవి, చందన శ్రీకాంత్, రావులపావని, నవీన్ పాల్గొన్నారు. సన్మానం పొందిన వారిలో రైతులు ఆర్ల జనార్ధన్, బండ ముత్యాలు, వస్పరి రవీందర్, వస్పరి శ్రీశైలం, రావుల శేఖర్, గుమ్మి వెంకటరెడ్డి, రావుల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవాలి: సాల్వేరు అశోక్

- ఆంతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్, సీపీఐ నాయకులు
- రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎంపీటీసీ

**తొలివెలుగు, రామన్నపేట:** కష్టసుఖాల్లో ప్రజలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్ అన్నారు. రామన్నపేట పట్టణంలోని 7వ వార్డుకు చెందిన కక్కునూరి ఆంతమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్, సీపీఐ నాయకులు శనివారం ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చిన సాల్వేరు అశోక్, తన వంతు సహాయంగా రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆంతమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో రామన్నపేట పట్టణ ఉపసర్పంచ్ మోటె రమేష్, సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జమీరుద్దీన్, నాయకులు ఎండి అక్రమ్, ఉట్కూరి శీను, మీర్జా ఇనాయత్ బేగ్, శివాజీ శ్రీకాంత్, పట్ల శ్రీశైలం తదితరులు పాల్గొని మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.





## జూన్ 1న సీఎం క్యాంపు కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలి

- పెండింగ్ బిల్లులు రాక మాజీ సర్పంచుల అగచాట్లు
- అప్పులు, వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందుల్లో ప్రజాప్రతినిధులు
- భూదాన్ పోచంపల్లిలో జేఏసీ పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్ మన్నే పద్మారెడ్డి

**తొలివెలుగు, భూదాన్ పోచంపల్లి:** గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం గత ఐదేళ్లలో నిధులు వెచ్చించి పనులు చేపట్టిన మాజీ సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని మాజీ సర్పంచ్ మన్నే పద్మారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పిలుపుమేరకు జూన్ 1వ తేదీన హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. శనివారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో మాజీ సర్పంచులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య ప్రసంగం చేశారు.దఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ.. 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామాల ప్రగతి కోసం సర్పంచులు అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. ప్రభుత్వ నిధులు సకాలంలో రాకపోయినా, పనులు ఆగిపోకూడదనే ఉద్దేశంతో బయట అప్పులు తెచ్చి మరీ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశారన్నారు. అయితే, ఏళ్లు గడుస్తున్నా నేటికీ ఆ పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు కాకపోవడంతో మాజీ సర్పంచులు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు (మిత్తీలు) కట్టలేక తమ ఆస్తులు అమ్ముకుంటున్నారని, ఆర్థిక భారం తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా పలువురు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడిన దురదృష్టకర సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి బిల్లులు మంజూరు చేయాలని, లేనిపక్షంలో జూన్ 1న జరిగే సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడికి మాజీ సర్పంచులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గోడల ప్రభాకర్ గౌడ్, నోముల ఎల్లారెడ్డి, యాకరి నర్సింగ్ రావు, సిరిపంగి వెంకటేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు





- కేక్ కట్ చేసి రోగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**తొలివెలుగు, రామన్నపేట :** తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను రామన్నపేట పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జమీరుద్దీన్ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన నాయకులు అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి మానవతా దృక్పథాన్ని చాటారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆయనకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా డీసీసీ కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్, డీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి గుండాల నరసింహ, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కందిమల్ల గోపాల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ, భమిటిక శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టే సంతోష్, పిట్ట రామ్‌రెడ్డి, ఉపసర్పంచ్ మోటె రమేష్, మోటె మహేష్, ఎండి నాసర్, సాల్వేరు అశోక్, దిండిగల సత్తయ్య, వనం చంద్రశేఖర్, సంగిశెట్టి సుదర్శన్, అయ్యాడపు నర్సిరెడ్డి, ఎండి అక్రమ్, గోదాసు శ్రీమన్నారాయణ, బత్తుల నవీన్, పరమేశ కుమార్, కొండ శేఖర్, గోగు హరిబాబు, నక్క యాదయ్య, మల్లం మల్లేష్, ఎండి రిజ్వాన్, ఎండి జానీ, చింతల కృష్ణ, చల్ల సత్యప్రకాశ్, మధ్యపురి ఐలయ్య, మేడి శంకరయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి: ఎమ్మెల్యే కుంభం అనిల్





- వలిగొండలో రైస్ మిల్లుల ఆకస్మిక తనిఖీ
- రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు
- సీఎంఆర్ సేకరణలో కేంద్రం విఫలం: ఎమ్మెల్యే విమర్శ

**తొలివెలుగు, చౌటుప్పల్/వలిగొండ:** ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రైస్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం ఆయన వలిగొండ మండల కేంద్రంలోని హనుమాన్, లక్ష్మీ నర్సింహా స్వామి రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం నిల్వలు, నాణ్యత, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మిల్లర్లతో సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సకాలంలో సీఎంఆర్ రైస్‌ను కొనుగోలు చేయకపోవడం వల్లే మిల్లుల్లో నిల్వలు పేరుకుపోయాయని మండిపడ్డారు. గతం నుంచి నిల్వలు ఉండటానికి కేంద్ర ప్రభుత్వ అలసత్వమే కారణమని విమర్శించారు. ధాన్యంలో తాలు, నల్లమచ్చల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని, తరుగు పేరుతో దోపిడీకి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా ఉంటుందని, ఆ విషయాన్ని గుర్తించి రైతుల పట్ల సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారులతో సమన్వయం చేసుకోవాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక నాయకులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజారాణి, జిల్లా తరలింపు అధికారి బాలమణి, తహసీల్దార్ దశరథ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జననేతకు బర్త్ డే విషెస్.. ఘనంగా సత్కరించిన యాదగిరి

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు
- ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష



**తొలివెలుగు, ఆత్మకూర్ (ఎం):** తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ నాయకుడు, ఆత్మకూర్ (ఎం) మండలానికి చెందిన కానుకుంట్ల యాదగిరి తన అనుచరులు, పార్టీ నాయకులతో కలిసి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసేవలో విశేష కృషి చేస్తున్న మంత్రి మరింత ఆయురారోగ్యాలతో, ఆనంద సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కానుకుంట్ల యాదగిరి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. రాష్ట్రంలోని రహదారుల అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కార మార్గాలు చూపే నాయకత్వం మంత్రికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొంటున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర ప్రగతికి విశేషంగా దోహదపడాలని ఆకాంక్షించారు. మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గట్టు రాజు, గడ్డం హరీష్‌తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# బైక్‌పై వెళ్తూ వృద్ధుడి హఠాన్మరణం

- గుండెపోటుతో మృతి చెందినట్లు అనుమానం
- లింగారెడ్డిగూడెం శివారులో విషాద ఘటన



మృతుడు శంకరయ్య ఫైల్ ఫోటో

**తొలివెలుగు, చౌటుప్పల్:** ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ వృద్ధుడు మార్గమధ్యంలో అకస్మాత్తుగా కుప్పకూలి మృతి చెందిన ఘటన చౌటుప్పల్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామ శివారులో శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం... మందోల్లగూడెం గ్రామానికి చెందిన దేవరకొండ శంకరయ్య (65), వృత్తిరీత్యా కార్పెంటర్. శనివారం ఏదో పని నిమిత్తం ఆయన తన ద్విచక్రవాహనం (టీఎస్ 30 కె 8907)పై చౌటుప్పల్ పట్టణానికి వచ్చారు. పని ముగించుకుని తన మనుమడు మొకరోజు మణికంఠతో కలిసి స్వగ్రామానికి తిరుగు పయనమయ్యారు. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో లింగారెడ్డిగూడెం గ్రామ శివారులోని మార్లమైసమ్మ గుడి ఆర్చ్ వద్దకు రాగానే ఆయనకు ఒక్కసారిగా కళ్లు తిరిగినట్లు అనిపించింది. ఈ విషయాన్ని వెనుక కూర్చున్న మనుమడికి చెప్పి బైక్‌ను రోడ్డు పక్కన ఆపారు. ఆ వెంటనే స్పృహతప్పి కిందపడిపోయారు. కంగారు పడిన మనుమడు, స్థానికుల సహాయంతో 108 అంబులెన్స్‌లో శంకరయ్యను చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో పరీక్షించిన డ్యూటీ డాక్టర్లు అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. వడదెబ్బ లేదా గుండెపోటు కారణంగానే ఆయన మృతి చెంది ఉంటారని అనుమానిస్తున్నారు. మృతుడి కుమారుడు దేవరకొండ శ్రీధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చౌటుప్పల్ ఇన్‌స్పెక్టర్ జి. మన్మధ కుమార్ తెలిపారు. కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోవడంతో శంకరయ్య కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# గాంధీలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని మృతి



హైదరాబాద్: సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో విషాదం చోటుచేసుకుంది. గాంధీ నర్సింగ్ కాలేజీలో బీఎస్సీ ఆపరేషన్ థియేటర్ కోర్సు చదువుతున్న పల్లవిగౌడ్ (19) అనే విద్యార్థిని శస్త్రచికిత్స అనంతరం మృతి చెందింది. వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ కుమార్తె మరణించిందని కుటుంబసభ్యులు ఆందోళనకు దిగడంతో గాంధీ మార్చురీ వద్ద స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. బాధితులు, చిలకలగూడ పోలీసులు తెలిపిన మేరకు..

జియాగూడకు చెందిన పల్లవి గౌడ్ కుడిఛాతీపై వాపు (గడ్డ) రావడంతో ఈనెల 16న గాంధీ ఆస్పత్రికి వచ్చింది. చిన్నపాటి సర్జరీ చేయాలని వైద్యులు చెప్పడంతో 18న అడ్మిట్ కాగా..19న సర్జరీ చేశారు. మరుసటి రోజు వైద్యులు పరీక్షించి మరోసారి సర్జరీ (రీఎక్స్‌ప్లొరేషన్) చేశారు. అయితే పరిస్థితి విషమించడంతో క్రిటికల్ కేర్ యూనిట్‌కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందింది. ఇదిలా ఉండగా.. సీనియర్ వైద్యులతో కాకుండా జూనియర్లతో సర్జరీ చేయించి తమ కుమార్తె ప్రాణాలపై ప్రయోగాలు చేశారని తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమయ్యారు. మృతురాలి తండ్రి వెంకటేశ్‌గౌడ్ ఫిర్యాదు మేరకు చిలకలగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకురాలు విమలక్క బాధితులను పరామర్శించి, ప్రభుత్వపరంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**ముగ్గురు వైద్యులతో నిజనిర్ధారణ కమిటీ**

పల్లవి మృతిలో వైద్యుల నిర్లక్ష్యం లేదని గాంధీ సూపరింటెండెంట్ ప్రొ.వాణి స్పష్టం చేశారు. పల్లవికి సర్జరీ అనంతరం రక్తపుగడ్డలను తొలగించామని తెలిపారు. ఆ తర్వాత బీపీ పడిపోవడం, ఊపిరితిత్తుల సమస్యల కారణంగా వెంటిలేటర్‌పై ఉంచి అత్యుత్తమ వైద్యం అందించామని.. అయినా ఫలితం లేకపోయిందన్నారు. ఈ ఘటనపై ముగ్గురు వైద్యులతో కూడిన నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు.



# కూలీలకు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు

- ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ గర్దాసు విక్రమ్
- కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ.. అధికారులకు దిశానిర్దేశం



**తొలివెలుగు, రామన్నపేట:** ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ గర్దాసు విక్రమ్ అన్నారు. శనివారం ఆయన రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామంలోని శంకర్ గుట్ట వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యతను తనిఖీ చేయడంతో పాటు, కూలీలకు అందుతున్న వేతనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూలీలందరికీ సకాలంలో, సరైన వేతనం అందేలా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేసి, ఎండలో పనిచేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వడదెబ్బ నుంచి రక్షణ పొందేందుకు పల్చటి కాటన్ వస్త్రాలను ధరించాలని సూచించారు. పనుల వద్ద తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నల్ల మంజుల, మాజీ ఉపసర్పంచ్ సింగణబోయిన జంగయ్య, బోనగిరి సంజీవ, కూలీలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఎమ్మెల్యేలు

- కోటమర్తిలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మందుల సామేలు, వేముల వీరేశం
- పక్షవాత బాధితునికి ఆర్థిక సాయం



**తొలివెలుగు, అడ్డగూడూరు:** మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన చిప్పలపల్లి నాగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన నాగయ్య మృతితో ఆయన భార్య యశోద, పిల్లలు సన్నీ, నందిని దిక్కులేనివారయ్యారు. ఈ విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శనివారం గ్రామానికి చేరుకున్నారు. నాగయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి, ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయాన్ని త్వరగా వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే, అదే గ్రామంలో పక్షవాతంతో బాధపడుతున్న బూరుగుల సైదులును పరామర్శించి ఆయనకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు చిత్తలూరి సోమన్న, బాలెంల విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పాశం సత్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీవోఏల సమస్యలను పరిష్కరించాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మొర
- ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు కోసం వీవోఏల డిమాండ్

**తొలివెలుగు, చౌటుప్పల్/వలిగొండ:** తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని వీవోఏలు శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కొద్దిరోజులుగా వెలుగు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న వీవోఏలు, ఎమ్మెల్యే వలిగొండ పర్యటనకు వచ్చిన సమయంలో ఆయన నివాసం వద్ద కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ మహిళల అభివృద్ధికి తాము కృషి చేస్తున్నామని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వీవోఏల కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని, వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాలను నేరుగా తమ ఖాతాల్లోనే జమ చేయాలని, రూ. 20 వేల కనీస వేతనం చెల్లించడంతో పాటు రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే అర్హులైన వీవోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మడుగుల నిర్మల, అనపర్తి బిక్షపతి, మద్దెల ఇందిర, చేకూరి బాలమణి, బొడ్డుపల్లి రమణ, నవనీత, శ్రీలత, వనజ, పద్మ, సిద్ధమ్మ, లావణ్య, జంగయ్య, నరసింహ, బాలరాజు, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

